ప్రకాశం జిల్లా తేది:15.08.2025

ప్రకాశం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పరేడ్, పతాకావిష్కరణతో దేశ భక్తిని చాటిన ప్రకాశం జిల్లా

79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రకాశం జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు గౌరవ రాష్ట్ర సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధులు సంక్షేమం, సచివాలయం & గ్రామ వాలంటీర్ శాఖా మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి గారు ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ వేడుకులకు జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సరియా IAS గారు, జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ IPS గారు, ప్రకాశం జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు మరియు రాజకీయ ప్రముఖులు హాజరై జిల్లా పోలీస్ సిబ్బందికి, వేడుకలకు విచ్చేసిన ప్రజలకు, మీడియా మిత్రులకు, యావన్మందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

పెరేడ్ కమాండర్ ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు ముఖ్య అతిథికి గౌరవ వందనం సమర్పించి, కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, పరేడ్ పరిశీలన వాహనం ఎక్కి పరేడ్ ప్లటూన్లను పరిశీలించి తిరిగి సభా వేదిక చేరుకొన్నారు. అనంతరం తన ప్రసంగంలో స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాల గురించి గుర్తు చేసుకున్నారు. జిల్లా ప్రగతిని, అభివృద్ధి పనులు మరియు ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను మంత్రి గారు వివరించారు. ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు నియంత్రణ కోసం జిల్లాలో 858 ఈగల క్లబ్ లను ఏర్పాటు చేయడమైనది. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి ఉంచి జిల్లాలో మహిళలు ఎక్కువగా ఉండే 111 హాట్ స్పాట్ లను గుర్తించి 6 శక్తి బృందాలను ఏర్పాటు చేసి డ్రోన్స్, సి.సి. కెమెరాలు మరియు పెట్రోలింగ్ ద్వారా పర్యవేక్షణ చేయుచున్నారు. విద్యాసంస్థల పరిధిలో పొగాకు ఉత్పత్తి విక్రయాన్ని నిరోధించేందుకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమం ద్వారా జిల్లాలో 4346 కేసులు నమోదుచేసి 3 లక్షల 95 వేల 480 రూపాయలు జరిమానాలు విధించడమైనది. సైబర్ నేరాలపై జిల్లా స్థాయిలో విస్తృత అవగాహన కల్పించినందున గత 4 నెలల కాలములో ఒక్క సైబర్ కేసు కూడా నమోదు కాలేదు. పెద్ద మొత్తంలో గంజాయిని స్వాధీన పరచుకోవటమైనది. స్వాతంత్ర్య సమరయోధుల వారి కుటుంబ సభ్యులను మంత్రి గారు మరియు జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు.

అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు అభివృద్ధిని తెలుపుతూ ప్రత్యేకంగా తయారు చేసిన శకటాల ప్రదర్శనను తిలకించారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను, దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ విద్యార్థులు, కళాకారులు చేసిన ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గ్రౌండ్‌లో వినూత్నంగా రూపంలో డ్రోన్‌లతో భారత జాతీయ జెండాను ఆకాశంలో పోలీసులు ప్రదర్శించారు. అత్యాధునిక సాంకేతికతతో నిర్వహించిన ఈ ప్రదర్శన ప్రేక్షకులను ఎంతోగానో ఆకట్టుకుంది. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను గౌరవ మంత్రి గారు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు.

విధినిర్వహణలో పోలీసు అధికారులకు, సిబ్బందికి పోలీసు ఉత్తమ సేవా పతకం,సేవా పతకాలు మరియు ప్రశంసా పత్రాలను మంత్రి వర్యులు ప్రదానం చేశారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందికి మంత్రి గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.

*ఉత్తమ సేవా పతకం:1.దర్శి డిఎస్పీ బి.లక్ష్మీ నారాయణ, 2. కె వెంకట మోహన్ రావు,HC-1575, మహిళా PS, ఒంగోలు, సేవా పతకం: 1. శ్రీ ఎం.ఎస్.ఎస్.అశోక్ బాబు,AR.SP.2. కారి వెంకట శివ సుబ్బారావు, ARSI-1450, 3.ఎన్.రామచంద్రరావు, ARSI-1507,4.డి శివనాయక్, ARHC-2093,5. ఆర్ వెంకట శంకర బాబు,ARHC-2094,6. ఎన్.చంద్రలీల, మహిళ ఎస్సై గుంటూరు జిల్లా.(గతంలో ASI మద్దిపాడు PS),7. ఎం.నాగ లక్ష్మి, మహిళ ఏఎస్సై తాడివారిపల్లె PS,8. ఖాదర్ మొహిద్దీన్, ASI-744,యర్రగొండపాలెం PS,9.SK మహబూబ్ బాషా,ASI-1703, సింగరాయకొండ PS*

*ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎం.పి.శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ రావు, జాయింట్ కలెక్టర్ శ్రీ ఆర్.గోపాల కృష్ణ, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, డిపిఓ AO రామ్మోహన్ రావు, పోలీస్ అధికారులు, ప్రముఖులు, జిల్లా అధికారులు, జిల్లాలోని CI లు, RIలు, SI లు, డీపీఓ సిబ్బంది, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.*

















PRAKASAM POLICE
POLICE






